రూ.లక్షలు పలికిన గణపతి లడ్డూలు

దుండిగల్/మియాపూర్, సెప్టెంబర్15: వినాయకనవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతి లడ్డూలు లక్షలు పలికాయి. నవరాత్రి వేడుకలు ముగియడంతో భక్తులు పలు ప్రతిమలను నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో నిర్వహించిన వేలంలో వినాయకుడి లడ్డూలు లక్షలు పలికాయి. ప్రధానంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంతి హిల్స్‌లోని గణేషుడి లడ్డూ అత్యధికంగా రూ.6లక్షల 60వేలు పలికింది. దీనిని సత్యనారాయణరాజు, నాగరాజు అనే భక్తులు వేలంపాటలో కైవసం చేసుకున్నారు.

- నిజాంపేట్ బాలాజీ కాలనీ, రూ.1,62,000/-(సుంకర శశిభూషన్)
- బాచుపల్లి సాయిఅనురాగ్ కాలనీ, రూ.1,35,000/-(నారాయణ గౌడ్)
- నిజాంపేట్ బండారీ లే అవుట్ కాలనీ, రూ.105,000/-(కే.రాజశేఖర్)
- గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్, మార్కండేయనగర్‌లోని చోటాలాల్ భాగ్చా రాజ్ అసోసియోషన్, రూ.81,000/-(సాయిశాండి)
- మియాపూర్ డివిజన్ న్యూ ప్రశాంత్‌నగర్ కాలనీలో వినాయక వేడుకలలో నిర్వహించిన లడ్డూ వేలంలో కాలనీకి చెందిన చక్రపాణిరెడ్డి సునీతరెడ్డి దంపతులు రూ.50వేలకు దక్కించుకున్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

మియాపూర్, సెప్టెంబర్ 15:భార్యాభర్తల మధ్య వివాదం నేపథ్యంలో భర్త ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మియాపూర్ ఠాణా పరిధిలో చోటు చేసుకున్నది. మియాపూర్ సీఐ దుర్గారామలింగ ప్రసాద్ ఆదివారం రాత్రి తెలిపిన వివరాల ప్రకారం.. సున్నిపెంట గ్రామానికి చెందిన రఫీ(29) ఆటోడ్రైవర్. కాగా, నాలుగేళ్ల కిందట శ్రావణిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఇటీవల ఇద్దరి మనస్పర్థలు రావడంతో వేరుగా ఉంటున్నారు. మియాపూర్‌లో ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న శ్రావణికి నచ్చజెప్పి తీసుకెళ్లేందుకు శనివారం వచ్చిన రఫీ మరోమారు భార్యతో గొడవపడ్డాడు. అనంతరం బీకేఎన్‌క్లేవ్‌లోని చెట్టుకు ఉరేసుకుని ఆత్యహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

తండ్రి మందలించాడని.. ఉరేసుకుని బాలుడు ఆత్మహత్య

దుండిగల్,సెప్టెంబర్15: తండ్రి మందలించడంతో మనస్థాపానికి గురైన ఓ బాలుడు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. కుత్బుల్లాపూర్ సర్కిల్, సుభాశ్‌నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ, రాజీవ్ గృహకల్పకు చెందిన అశోక్ స్వచ్ఛ ఆటోడ్రైవర్‌గా పనిచేస్తూ ఉపాధిని పొందుతున్నాడు. అశోక్ పెద్ద కొడుకు ఎస్.ధమ్మపాల్(17) చింతల్‌లోని నారాయణ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కాగా, స్థానికంగా శనివారం రాత్రి జరిగిన గణేశ్ వేడుకల్లో స్నేహితులతో కలిసి పాల్గొన్న ధమ్మపాల్ రాత్రంతా అక్కడే ఉండి ఆదివారం ఉదయం ఇంటికి చేరుకున్నాడు. దీంతో తండ్రి అశోక్ ధమ్మపాల్‌ను మందలించాడు. దీంతో మనస్థాపం చెందిన ధమ్మపాల్ ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సాయంత్రం పనులు ముగించుకుని ఇంటికి చేరుకున్న కుటుంబసభ్యులు ధమ్మపాల్ ఉరికి వేలాడుతుండటంతో కిందకు దింపి పరిశీలించగా.. అప్పటికే అతడు మరణించినట్లు గుర్తించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్‌షాక్‌కు గురై మూడు పాడి ఆవులు మృతి

దుండిగల్, సెప్టెంబర్15 : కరెంట్‌షాక్ తగిలి మూడు పాలిచ్చే ఆవులు మృతి చెందిన ఘటన దుండిగల్‌లో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన ప్రకారం.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ గ్రామానికి చెందిన విజయగోపాల్ రావు అనే అడ్వకేట్‌కు చెందిన ఆవుల మందను ఆదివారం పశువుల కాపరి మేతకు తీసుకువెళ్లాడు. ఈ క్రమంలో ఆవులు ఓ ప్రైవేట్ వెంచర్‌లో గడ్డి మేస్తుండగా భూమిలోపల నుంచి వెళ్తున్న కరెంట్ తీగలు తగిలాయి. వెంచర్ మొత్తం తడిగా ఉండటంతోపాటు నీరు నిలిచి ఉండటంతోనే విద్యుత్‌షాక్‌కు గురైనట్లు సమాచారం. దీంతో మూడు ఆవులు అక్కడికక్కడే దుర్మరణం చెందాయి. సుమారు రూ.1.5లక్షల ఆస్తినష్టం జరిగినట్లు తెలుస్తున్నది.


బాలానగర్ : ఫతేనగర్ లో గణపతి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్, భక్తులు


అల్లాపూర్: మోతీనగర్ పరిధి బాలాజీ స్వర్ణపూరికాలనీ సాయికృష్ణ అపార్ట్‌మెంట్‌లో మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న నివాసితులు

మియాపూర్ : మియాపూర్ డివిజన్‌లో వినాయక పూజలలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

ఘనంగా గణపతి పూజలు.. అన్నదానాలు

కూకట్‌పల్లి/శేరిలింగంపల్లి/కుత్బుల్లాపూర్ జోన్ బృందం, సెప్టెంబర్15 : వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కూకట్‌పల్లి శేరిలింగంపల్లి/కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో పలు గణేశ్ మండపాల వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలు మండపాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సంప్రదాయరీతిలో నృత్యాలు ప్రదర్శిస్తూ, ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద నిర్వహించిన ఉట్టి కొట్టే వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో యువతీ,యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కూకట్‌పల్లి రంగధాముని(ఐడీఎల్) చెరువులో భారీగా విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఓల్డ్‌బోయిన్‌పల్లి, బాలానగర్, ఫతేనగర్ డివిజన్‌లలో ఏకదంతుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిదంగా ఆయా డివిజన్‌ల కార్పొరేటర్లు ముద్దం నర్సింహా యాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీశ్‌గౌడ్ పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కేపీహెచ్‌బీ కాలనీ: బాలాజీనగర్ డివిజన్‌లో గణనాథుడి పూజలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ బాబురావు

కేపీహెచ్‌బీ కాలనీ: గణనాథుడి పూజకు హాజరైన రాష్ట్ర మంత్రి సీతక్కకు జ్ఞాపికను అందిస్తున్న శేరి సతీశ్‌రెడ్డి, మేకలమైకల్, రేష్మ, అరవింద్‌రెడ్డి, శ్రీధర్‌చారి, రాజు, శేషగిరి తదితరులు

అల్లాపూర్: శ్రీవివేకానందనగర్‌లో వినాయక మండపం అన్నదానంలో అన్నప్రసాద వితరణ ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం


కేపీహెచ్‌బీ కాలనీ: కూకట్‌పల్లిలో గణనాథుడి పూజలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, రమేశ్, భక్తులు


కేపీహెచ్‌బీ కాలనీ : కేపీహెచ్‌బీ కాలనీలో గణనాథుడి పూజలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, కేపీహెచ్‌బీ కాలనీ బీజేపీ ఇన్‌చార్జ్ ప్రీతమ్‌రెడ్డి, భక్తులు

కేపీహెచ్‌బీ కాలనీ: బాలాజీనగర్ డివిజన్‌లోని సైబర్‌సిటీ మెరినాస్కైల వినాయక మండపంలో పూజలో కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐ ముత్తు, అసోసియేషన్ అధ్యక్షుడు బండి మధుసూదన్‌రెడ్డి, రోహిత్, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ఉదయ్, జీవీరెడ్డి, పణి, సునీత్, అహ్మద్, భీరజ్ రెడ్డి, భక్తులు

బాలానగర్ : ఓల్డ్‌బోయిన్‌పల్లిలో ఏకదంతుడిని దర్శించుకున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, భక్తులు తదితరులు

మియాపూర్ : ఆల్విన్ కాలనీ డివిజన్‌లో వేడుకలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

దుండిగల్ : బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని అన్నదానంలో పాల్గొన్న కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు


బాలానగర్ : బాలానగర్‌లో గణపతిని దర్శించుకున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, భక్తులు

దుండిగల్ : నిజాంపేట కార్పొరేషన్‌లో గణపతికి పూజలు చేస్తున్న బీజేపీ నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ: రంగధాముని చెరువుగట్టుపై వినాయక విగ్రహాల నిమజ్జన వేడుకలు, భక్తులు


శేరిలింగంపల్లి : ముధురానగర్ కాలనీలో వీర హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

దుండిగల్:కుత్బుల్లాపూర్ సర్కిల్,సుభాశ్‌నగర్ డివిజన్‌లో పూజలో పాల్గొన్న కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ,మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి తదితరులు

మియాపూర్: వివేకానందనగర్ డివిజన్‌లో వినాయక వేడుకలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు

మియాపూర్ : హైదర్‌నగర్ డివిజన్‌లో పూజలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు

దుండిగల్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ గణేశ్ మండపం వద్ద పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నేత కొలన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజం

కేపీహెచ్‌బీ కాలనీలో పోటీలను పరిశీలిస్తున్న బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ శ్రీనివాస్‌రావు, అధ్యక్షుడు పి.రామకృష్ణరావు, ప్రధాన కార్యదర్శి రవీందర్‌గౌడ్

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 15 : క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమని, పోటీల్లో పాల్గొన్నప్పుడే క్రీడాకారుల ప్రతిభ వెలుగులోకి వస్తుందని తెలంగాణ బాల్‌బ్యాండింటన్ అసోసియేషన్ చైర్మన్ శ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివారం కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని రమ్యాగ్రౌండ్‌లో రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ సబ్‌జూనియర్స్ బాలుర జట్టు ఎంపిక పోటీలను అసోసియేషన్ చైర్మన్ శ్రీనివాస్‌రావు, అధ్యక్షుడు పి.రామకృష్ణరావు, ప్రధాన కార్యదర్శి రవీందర్‌గౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హర్యానా రాష్ట్రంలోని రోతక్ సిటీలో 43వ జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ బాల్‌బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలకు రాష్ట్రం నుంచి బాలురు, బాలికల జట్లను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి, వంగ రాజయ్య, కోశాధికారి తండవ కృష్ణ, కేపీహెచ్‌బీ కాలనీ భగత్‌సింగ్ స్పోర్ట్స్‌క్లబ్ అడ్వైజర్ జాలారి శివ నారాయణరావు, రామకృష్ణ, వెంకట్‌రావు తదితరులు ఉన్నారు.

యోధుల పోరాటాల వల్లే తెలంగాణ విమోచన

ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయాధ్యక్షుడు లక్ష్మణ్, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి తదితరులు

- కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- పరేడ్ గ్రౌండ్స్‌లో ఫొటో ప్రదర్శన ప్రారంభం

కంటోన్మెంట్, సెప్టెంబర్ 15: తెలంగాణ విమోచనకు ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. విమోచన పోరాటాన్ని భావితరాలకు తెలిసేలా పాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వానికి సూచించారు. కేంద్ర ప్రసార, సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎంతో మంది తెలంగాణ యోధులు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. రజాకార్ల పాలనకు పరాకాష్టగా గుండ్రంపల్లి, పరకాల, బైరన్‌పల్లి ఉదంతాలు చరిత్రలో నిలిచిపోయాయని గుర్తు చేశారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ.. విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గత మూడేళ్లుగా అధికారికంగా నిర్వహిస్తున్నదన్నారు. ఫొటో ప్రదర్శన మంగళవారం వరకు కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి, బీజేపీ నాయకులు రామచంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితర నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హైటెక్ సిటీలో కోహినూర్ ప్రాజెక్ట్‌లో మొదటి గణేష్ ఉత్సవం ఫెస్టివల్ కమిటీ ఆరో రియాల్టీ ఆధ్వర్యంలో 9 రోజులపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించింది.

స్పీకర్‌ను కలిసిన పీఏసీ చైర్మన్ గాంధీ

పీఏసీ చైర్మన్‌గా నియామకమైన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఆదివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గాంధీని స్పీకర్ అభినందించి సత్కరించారు.

– పీఏసీ చైర్మన్‌గా నియామకమైన ఎమ్మెల్యే గాంధీని ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు ఆదివారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. దీంతో ఎమ్మెల్యే గాంధీని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్ యాదవ్ పాల్గొన్నారు.

– మియాపూర్, సెప్టెంబర్ 15

కుంగిన రోడ్డును పునరుద్ధరించండి

చందానగర్‌సర్కిల్ –21 పరిధిలోని చందానగర్ డివిజన్ దీప్తిశ్రీనగర్ కాలనీలో కుంగిపోయిన రోడ్డును ఆదివారం స్థానిక కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కుంగిన రోడ్డును వెంటనే పునరుద్ధరించి, ప్రజల ఇబ్బందిని తొలగించాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. *– కొండాపూర్, సెప్టెంబర్ 15*

ఇన్‌కాయిస్‌లో హిందీ పక్వాడ

దుండిగల్, సెప్టెంబర్ 15: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్ సమీపంలోని ఇన్‌కాయిస్(భారత జాతీయమహాసముద్ర సమాచార సేవా కేంద్రం)లో ఆదివారం సంస్థలో పని చేస్తున్న ఉద్యోగుల పిల్లలకు జాతీయ హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. 'హిందీ పక్వాడ సమారోహ్' పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు చిన్నారులు హిందీలో కవితలు వినిపించగా, మరికొందరు హిందీ భాషా ప్రాధాన్యతను వివరించారు. అనంతరం ప్రతిభ చూపిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఇన్‌కాయిస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

వినాయక చవితి నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని అతుల్య డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని జేపీనగర్ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. అకాడమీ నిర్వాహకురాలు, శిక్షకురాలు లక్ష్మీదుర్గ నేతృత్వంలో పెద్ద సంఖ్యలో చిన్నారి కళాకారులు కూచిపూడి నృత్య ప్రదర్శనలను ఎంతో నైపుణ్యంతో ప్రదర్శించారు.

– మియాపూర్, సెప్టెంబర్ 15